క్లుప్తంగా

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం



అవగాహన కల్పిస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి

చింతూరు: అకస్మాత్తుగా సంభవించే అగ్నిప్రమాదాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి అన్నారు. అగ్నిమాపక భద్రతా వారోత్సవాల కార్యక్రమాన్ని ఆస్పత్రిలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదాలను వెంటనే గుర్తించి నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన వివరించారు. వైద్యులు, సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యుటేషన్‌పై వైద్యుడి నియామకం

కొయ్యూరు: రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఓ వైద్యుడుని డిప్యుటేషన్‌పై నియమించారు. ఈ మేరకు యూ.చీడిపాలెంకు చెందిన డాక్టర్ హేమంత్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎపిడమిక్ సమయం కావడంతో పీహెచ్‌సీకి రోగుల తాకిడి పెరుగుతుంది. ఇక్కడ పనిచేస్తున్న వైద్యురాలు మనోజ్ఞను దాదాపుగా ఐదు నెలల కిందట విజయనగరంనకు డిప్యుటేషన్ వేశారు. తర్వాత ఎవరిని ఆమె స్థానంలో నియమించలేదు. దీంతో స్థానిక పీహెచ్‌సీలో వైద్యుల కొరత ఏర్పడింది. ఇక్కడ రోగుల రోగుల తాకిడి మూలంగా జిల్లా వైద్య అరోగ్య అధికారి జమాల్ బాషా ఆదేశానుసారం ఓ వైద్యుడిని నియమించారు.

ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి



దిలీప్, పాడేరు ఐపీవో

పాడేరు రూరల్: ఆధార్ సేవలు వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పాడేరు పోస్టల్ శాఖాధికారి దిలీప్ తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తపాల శాఖ ద్వారా ఆధార్ సేవలు అందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఐదేళ్లలోపు చిన్నారులకు ఆధార్ నమోదు చేస్తున్నామన్నారు. దీంతో పాటు ఆధార్‌కార్డులో మార్పుచేర్పులు వంటి సేవలందిస్తున్నామని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు

కొయ్యూరు: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇస్తున్న స్వయం ఉపాధి రుణాల కోసం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. అభ్యర్థుల వయస్సు 21–50 సంవత్సరాల మధ్య ఉండాలని, వచ్చే నెల 10వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

విద్యుత్ పొదుపుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

ఎటపాక: డాక్టర్ పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యుత్ వనరుల ప్రాముఖ్యతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వర్క్‌షాప్‌లో పునరుత్పత్తి.విద్యుత్, వనరుల ప్రాముఖ్యత, ప్రస్తుత ప్రపంచ అవసరాలు తదితర విషయాలపై రిసోర్స్‌పర్సన్ బ్రహ్మేశ్వరరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల చైర్మన్ వరలక్ష్మి, కార్యదర్శి జకరయ్య, కరస్పాండెంట్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ హతీరాం, అధ్యాపకులు సంతోషరత్నం, రామకోటి తదితరులున్నారు.

28న సంత ఆశీల వసూలుకు వేలంపాట

జి.మాడుగుల: మండలంలోని సంతబయలు గ్రామంలో ప్రతీ మంగళవారం జరిగే వారపు సంత ఆశీలు వసూలుకు ఈనెల 28న వేలంపాట నిర్వహిస్తున్నట్టు ఈవోపీఆర్డీ డేవిడ్ తెలిపారు. స్థానిక సచివాలయంలో నిర్వహించనున్న వేలంపాటలో పాల్గొనదలిచే వారు ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు రూ5,000 సెక్యూర్టీ డిపాజిట్ జమ చేయాలన్నారు. ఆసక్తి గల వారు ప్రభుత్వ నిబంధనల మేరకు వేలంపాటలో పాల్గొనవచ్చని వారు తెలిపారు.

నేడు డీఎల్‌వో సమావేశం

పాడేరు రూరల్: దండకారణ్య విమోచన సమితి (డీఎల్‌వో) సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు కిముడు కొత్తయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాడేరు జిల్లా కేంద్రం లోచల్లిపుట్టు రెంటల్ హౌసింగ్ కాలనీలో ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి ఆదివాసీ ఉద్యోగ, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు విధిగా హాజరు కావాలని కోరారు.

ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నిర్మూలన



కొయ్యూరులో అవగాహన ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

- ఘనంగా జాతీయ మలేరియా దినోత్సవం
- వాడవాడలా అవగాహన ర్యాలీలు

ముంచంగిపుట్టు: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా భారీ ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. మలేరియా నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నిర్మూలన సాధ్యమన్నారు.
మలేరియా నియంత్రణకు అందరూ సహకరించాలన్నారు. మలేరియా వ్యాధి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వినియోగించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఇంటా, బయట దోమల నివారణ మందు పిచికారీ చేయించుకోవాలన్నారు. ప్రతీ శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే పాటించాలన్నారు. ముంచంగిపుట్టులో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి శిరీష, సీహెచ్‌వో సారప్పడు, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేశ్వరరావు,ఎంపీహెచ్‌ఈవో సుబ్రహ్మణ్యం, హెల్త్ అసిస్టెంట్లు అశోక్, నాగరాజు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



జి.మాడుగులలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారి డానిష్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు

హుకుంపేట: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి విస్తరణ అధికారి కోడా మహేష్, ఆస్పత్రి సూపర్‌వైజర్ సాంబశివరాజు తదితరులు పాల్గొన్నారు.
జి.మాడుగుల: మండలంలోని జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ డానిష్, ఎంపీహెచ్‌ఈవో నడిగట్ల ప్రకాష్, మాలేరియా సబ్ యూనిట్ అధికారి నూకరాజు, హెచ్‌వీ బుక్కా రత్నం, మేనక తదితరులు పాల్గొన్నారు.



ముంచంగిపుట్టులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కొయ్యూరు: మండలంలోని జరిగిన కార్యక్రమంలో వైద్యులు సంపత్ బాలు, హేమంత్ కుమార్, సీహెచ్‌వో ప్రశాంత్, పీహెచ్‌ఎన్ భవానీ,హెచ్‌వీలు భూలోక,లక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు
రంపచోడవరం: : మండలంలోని జరిగిన కార్యక్రమంలో డాక్టర్లు కెవిన్, శ్వేత, ఎంపీహెచ్‌ఓ శ్రీనివాసరాజు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.
వై.రామవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ దినేష్, నరేంద్ర, మలేరియా టెక్నీషియన్ కృష్ణారెడ్డి, ఎంపీహెచ్‌ఈఓ జ్యోతిరాజు తదితరులు పాల్గొన్నారు.
వి.ఆర్.పురం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో డాక్టర్ అనిల్, ఆయుర్వేదిక్ డాక్టర్ స్వర్ణలత, హెచ్‌వీ పున్నమ్మ, ఏఎన్ఎం లు చంద్రమ్మ, బాయమ్మ, పార్వతి , అనూష, భీమమ్మ, హెచ్‌ఎలు శ్రీనివాస్, సత్యనారాయణ ఆశలు పాల్గొన్నారు.
అడ్డతీగల: మండలంలోని జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి ఎం.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.
గంగవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి భావన , వైద్యులు కృష్ణ పవన్ , మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ సూరిబాబు, హెచ్‌వీలు మేరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



చవిటిదిబ్బలులో ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది



రంపచోడవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న మలేరియా ఉద్యోగులు, సిబ్బంది

కూనవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి రాజీవ్, హెల్త్ సూపర్‌వైజర్ డీ శ్రీనివాస్ రావు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.
రాజవొమ్మంగి: మండలంలోని జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నాగార్జున, డాక్టర్ సుష్మ తదితరులు పాల్గొన్నారు.



వి.ఆర్.పురంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు



జడ్డంగిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



కూనవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



అడ్డతీగలలో మలేరియాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైద్యులు



గంగవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

తాగునీటి సమస్యపై ఆందోళన

పాడేరు రూరల్: మండలంలోని గొండెలి పంచాయతీ జి.కొత్తూరు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానిక మహిళలు శుక్రవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళ నాయకులు ఈశ్వరమ్మ, సరస్వతి మాట్లాడుతు తాగునీరు సౌకార్యం లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు తాగునీరు పథకం నిర్మించి పైపులైన్ వేయకుండా వదిలేశారన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య వల్ల సుదూరంలోని ఊటగెడ్డలను ఆశ్రయించాల్సి వస్తోందని, రోగాల బారిన పడాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంల 470 మందికి పైగా జనాభా ఉన్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. గ్రామస్తులు హేమవతి, సన్యాసమ్మ, ఈశ్వర్‌నాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

రహదారి సౌకర్యం కల్పించండి

పాడేరు రూరల్: మండలంలో దోకులూరు పంచాయతీ దుమ్మాపుట్టు, మసిపుట్టు గ్రామాలకు రహదారి సౌకార్యం కల్పించాలని గ్రామస్తులు చిట్టిబాబు, సత్తిబాబు తదితరులు కోరారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి గోతుల రహదారులతో ఇబ్బందులు పడుతున్నామని, వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందన్నారు. సమస్య పరిష్కారానికి పలుమార్లు అధికారులకు వినతులిచ్చినా పరిష్కారం కావడం లేదన్నారు. ఈ మేరకు గ్రామస్తులు సంతకాలు చేసిన వినతిపత్రాన్ని ఉన్నతాధికారులకు అందజేయనున్నట్టు తెలిపారు. గ్రామస్తులు మల్లేశ్వరరావు, బొజ్జన్న, సన్యాసిరావు తదితరులున్నారు.



వినతిపత్రం చూపిస్తున్న గ్రామస్తులు

గ్రామాల్లో చలివేంద్రాల ఏర్పాటు



సీలేరులో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ దుర్జో

సీలేరు: సీలేరులో పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పరుశురాం మాట్లాడుతూ బాటసారుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ పాంగి దుర్జో, రాము, బాలు, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



ఎటపాకలో చలివేంద్రం ప్రారంభిస్తున్న సీఐ కన్నపరాజు

ఎటపాక: మండలంలోని సీతాపురంలో గ్రామానికి చెందిన చంద్రు రాధాకృష్ణ, బాచినేని శ్రీదేవి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు బాచినేని మల్లేశ్వరరావు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సీఐ కన్నపరాజు ప్రారంభించారు. ఎస్ఐ అప్పలరాజు, రమేష్ , రాజేష్, రాంబాబు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కడుతులలో పశువైద్య శిబిరం

ముంచంగిపుట్టు: మండలంలోని పనసపుట్టు పంచాయతీ కడుతుల గ్రామంలో శుక్రవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. వారం రోజుల్లో 12 మూగజీవాలు మృతి చెందడంతో పత్రికల్లో వచ్చిన వార్తలకు అధికారులు స్పందించారు. ఈ మేరకు గ్రామంలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి, 64 పశువులకు గొంతు వాపు వ్యాధి నివారణ టీకాలు వేశారు.గిరిజన రైతులకు పశు వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మందులు అందించారు. పశువుల నుంచి రక్త నమోనాలు సేకరించారు.రెండు రోజుల పాటు గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించి, టీకాలు వేస్తామని పశువైద్యాధికారి బి.రవి తెలిపారు. పశుసంవర్ధక విస్తరణ అధికారి ఎస్.ధర్మారావు, సిబ్బంది రాజుబాబు, రాంనాయడు, రమేష్, అప్పలరాజు పాల్గొన్నారు.



కడుతులలో పశువులకు వైద్య సేవలందిస్తున్న సిబ్బంది

విద్యార్థినికి అభినందనలు

వి.ఆర్.పురం: ఇటీవల పదో తరగతి పరీక్షల్లో మండలంలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని పిట్టా నాగలక్ష్మి 543 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ మేరకు చిన్నమట్టపల్లి పంచాయతీ గుండుగూడెంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని నాగలక్ష్మిని, ఆమె తల్లిదండ్రులు దుర్గారావు, సీతమ్మలను సర్పంచ్ పిట్టా రామారావు, పీసా కమిటీ మండల ఉపాధ్యక్షుడు కోటం జయరాజ్ తదితరులు సన్మానించారు. చదువు మరింత రాణించి, ఉన్నత పదవులు పొందాలని, తల్లిదండ్రులు, స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని నాగలక్ష్మిని అభినందిస్తున్న గ్రామస్తులు తదితరులు

జలపాతాల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ

రంపచోడవరం: ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తుండడం వలన వాగులు, జలపాతాలు ఉధృతంగా ప్రవాహించే అవకాశాలు ఉండడంతో పూర్తిస్థాయిలో పర్యవేక్షణ ఏర్పాటుచేసినట్టు తహసీల్దార్ రామకృష్ణ తెలిపారు. వాగులు పొంగినప్పుడు స్థానికులు, పర్యాటకులు దాటే ప్రయత్నం చేయకుండా హెచ్చరికలు జారీ చేశామన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రజల అందరూ సహకరించాలని కోరారు. జలపాతాలు, వాగుల వద్ద శుక్రవారం నుంచి నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. పర్యాటకులు ఎవరు వెళ్లొద్దని, చేపల వేట, స్నానాలు చేయడం, వాగుల్లో దిగడం చేయవద్దని హెచ్చరించారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

సీలేరు: మారెమ్మ తల్లి ఉత్సవాల నేపథ్యంలో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ఏపీ జెన్‌కో ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. టోర్నీలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ నుంచి పలు జట్లు పాల్గొననున్నట్టు నిర్వాహకుడు సుందరరావు చెప్పారు. పోటీలో ప్రథమ బహుమతి, రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలు అందజేస్తామన్నారు. జెన్‌కో ఈఈలు ఎం శ్రీనివాస్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్ , ఎంపీటీసీ సభ్యుడు సాంబమూర్తి, సర్పంచ్ దుర్జో, స్థానికులు శ్రీనివాస్, విష్ణుకుమార్, జ్ఞానేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలి

వి.ఆర్.పురం/రాజవొమ్మంగి/పాడేరు రూరల్: ఆదివాసీలకు ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వి.ఆర్.పురం, రాజవొమ్మంగి, పాడేరు ప్రాంతాల్లో గిరిజన సంఘం నాయకులు, డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ మెగా డీఎస్సీ వల్ల ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆదివాసీలకు నూరు శాతం రిజర్వేషన్ చట్టం ఆర్డినెన్స్ జారీ చేయాలన్నారు. ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అరకులో జీవో నెంబర్ 3 చట్ట బద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన సంగతి మార్చిపోయరా అని ప్రశ్నించారు. మన్యంలో ఉపాధ్యాయపోస్టులు అన్ని గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని, ఆదివాసీల కోసం ప్రభుత్వం ప్రత్యేక డీఎస్సీ ప్రకటించి, ఉద్యోగాలు కల్పించాలన్నారు. సుందరయ్య, రామారావు, జగన్నాధం, సూరిబాబు, సత్యనారాయణ, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీడిపిక్కల గ్రేడింగ్ యూనిట్ ప్రారంభం

రాజవొమ్మంగి: మండలంలోని కింద్రకాలనీలో విజయవాహిన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీడిపిక్కల గ్రేడింగ్ యూనిట్‌ను టాటా గ్రూపు ప్రోగామ్ మేనేజర్ సి.వాసు శుక్రవారం ప్రారంభించారు. జీడిపిక్కల గ్రేడింగ్ విధానాన్ని రైతులకు వివరించారు. రైతులందరు సంఘటితమై ఎఫ్‌పీఓ (రైతు ఉత్పాదక సంఘం) గా ఏర్పడితే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చన్నారు. వ్యవసాయ సాంకేతిక నిపుణులు డాక్టర్ అప్పలరాజు జీడిపిక్కల నిల్వలో అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు. విక్రమ్ పాల్గొన్నారు.



జీడిపిక్కల గ్రేడింగ్ విధానాన్ని వివరిస్తున్న యూనిట్ నిర్వాహకులు

అనుచిత వ్యాఖ్యలు తగవు

పాడేరు రూరల్: సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావుపై ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని పార్టీ జిల్లా కార్యదర్శి అప్పలనర్స శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పాలకోడేరులో పేదలకు జరిగిన అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ పోరాటం చేస్తున్న శ్రీనివాసరావుపై ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, ప్రజలకు బహిరంగ క్షమాపణ ఆయన డిమాండ్ చేశారు.

పీసా కమిటీల ఎన్నిక

గంగవరం: గంగవరం, బయ్యనపల్లి, ఎండపల్లి గ్రామాల్లో పీసా కమిటీల ఎన్నికలు నిర్వహించారు. ఎండపల్లి పంచాయతీలో మాత్రమే ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, గంగవరం, భయ్యనపల్లి పీసా గ్రామ సభలు కోరం లేక వాయిదా వేసినట్టు ఎంపీడీవో వై.లక్ష్మణరావు తెలిపారు. కమిటీ ఉపాధ్యక్షులుగా చిన్న నరసన్నదొర, కార్యదర్శిగా రామారావు దొర ఎన్నికయ్యారు. డీఎల్‌పీవో నరసింగరావు, ఏపీఓ ప్రకాశ్, ఏఓ కె.విశ్వనాథ్, ఏపిఎం షణ్ముఖరావు పరిశీలకులుగా వ్యవహరించగా ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు రామలక్ష్మి , అక్కమ్మ, ఉపసర్పంచ్ పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పే స్లిప్పులు ఇవ్వాలి

వి.ఆర్.పురం: మండలంలోని జల్లివారిగూడెంలో పీసా కమిటీ సభ్యుడు సోయం చినబాబు శుక్రవారం పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీలకు (వేతనదారులకు) పే స్లిప్పులు ఇవ్వాలన్నారు. పనులు జరిగే ప్రదేశాల్లో వేతనదారుల కోసం టెండ్లు ఏర్పాటుచేయాలని, మజ్జిగ, తాగునీటి వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. వేతనాలు గడువులోగా చెల్లించాలన్నారు. రాజు రత్తయ్య లల్లి రాజమ్మ తదితరులు పాల్గోన్నారు

ఫ్యామిలీ పింఛన్‌కు దరఖాస్తులు

రంపచోడవరం: ఏజెన్సీలో సామాజిక పింఛన్లు పొందుతున్న లబ్ధిదారుడు మృతి చెందితే వారి కుటుంబం పింఛన్ (ఫ్యామిలీ పింఛన్) పొందేందుకు గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని పీవో కట్టా సింహాచలం తెలిపారు. పీవో మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో 2023 డిసెంబర్ 1 నుంచి 2024 అక్టోబర్ 31 మధ్యలో మృతిచెందిన లబ్ధిదారుడి సామాజిక పింఛన్‌ను పొందేందుకు బాధిత కుటుంబసభ్యుడు గ్రామ సచివాయాలల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

రాజవొమ్మంగి: కార్మికులకు నష్టం కలుగజేసే 1214 మెమో రద్దు చేసి సంక్షేమ పథకాలు గతంలో మాదిరిగానే అమలయ్యేలా చూడాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. రాజవొమ్మంగిలో సీఐటీయూ నాయకులు ర్యాలీ చేపట్టి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ సత్యనారాయణకు అందజేశారు.
నాయకుడు రామరాజు మాట్లాడుతు రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది కార్మికులు భవననిర్మాణ రంగంలో ఉన్నారన్నారు. 1214 మెమో కారణంగా కార్మికులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులు, టూల్ కిట్లు ఇవ్వాలని, బీమా సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.